ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలి

షాబాద్, అక్టోబర్ 26: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని షాబాద్ ఎంపీడీవో అపర్ణ, తహసీల్దార్ ఎండీ అన్వర్ అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని చందనవెల్లి గ్రామంలో వన్ సేవింగ్ బ్యాంకు, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ సహకారంతో గ్రామ వీడీసీ కమిటీ ఆధ్వర్యంలో 500 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటితేనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని చెప్పారు. నాటిన ప్రతి మొక్కనూ నీరు పోసి కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ లారెన్స్, గ్రామ మాజీ సర్పంచ్ కొలన్ ప్రభాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాదయ్య, గ్రామస్తులు చేవెళ్ల స్వామి, సాయికిరణ్, సతీశ్, శేఖర్, కిష్టయ్య, మహేందర్‌రెడ్డి, రామచందర్‌రావు, రమేశ్, గోపాల్, సత్తయ్య, శ్రీహరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి



గ్రంథాలయ భవనాన్ని పరిశీలిస్తున్న గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి

షాబాద్, అక్టోబర్ 26: గ్రంథాలయాలను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని గ్రంథాలయ సంస్థ రంగారెడ్డిజిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామస్తులు గ్రంథాలయం చుట్టూ ప్రహరీ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలను అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు పోటీ పరీక్షలకు చదువుకునేందుకు ఉపయోగపడే అన్ని రకాల పుస్తకాలు గ్రంథాలయాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. షాబాద్‌లో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని త్వరలో ప్రారంభించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి మనోజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ అశోక్, నాయకులు ఎండీ అన్వర్, అక్తర్‌పాషా, మాజీద్, సుభాష్‌రెడ్డి, సంజీవ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జానీ, చేవెళ్ల స్వామి, కృష్ణ, గౌరీశ్వర్, సత్యనారాయణ, కిషోర్‌నాయక్, ప్రశాంత్, జలీల్, రమేశ్ పాల్గొన్నారు.

గ్రంథాలయాల ఆధునికీకరణకు చర్యలు

చేవెళ్లటౌన్ : మారుతున్న సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా గ్రంథాలయాలను సమగ్రంగా ఆధునీకరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. చేవెళ్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయ భవన నిర్మాణ స్థలాన్ని శనివారం వారు నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిలో చేవెళ్లలో నూతన గ్రంథాలయ భవనాన్ని పాఠశాలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు కావాల్సిన పుస్తకాలను జిల్లా వ్యాప్తంగా లైబ్రరీల్లో అందుబాటులోకి తెస్తామని చెప్పారు. కార్యక్రమంలో చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య, వైస్ చైర్మన్ రాములు, పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, డైరెక్టర్లు జనార్దన్, నరేందర్, నాయకులు, గ్రంథాలయ సిబ్బంది ఉన్నారు.

నిధులు మంజూరు చేస్తాం

మొయినాబాద్ : గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయంలో ఎన్ని పుస్తకాలు ఉన్నాయి, ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు ఎలాంటి పుస్తకాలు అవసరం ఉన్నాయని గ్రంథపాలకుడిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయంలో నిధులు ఉన్నాయని, చదువుకునే వారికి అవసరమైన మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని చెప్పారు. మొయినాబాద్‌లో నూతన భవనానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. డిజిటలైజేషన్‌గా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రస్తుతం లైబ్రరీలో చదువుకోవడానికి వచ్చిన వారికి మరుగుదొడ్లు లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నారని, వెంటనే నూతన మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతామని హామీల ఇచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్, నాయకులు ఆర్ యాదయ్య, రాజుగౌడ్, కుమ్మరి రమేశ్, రాజేశ్‌గౌడ్, సిద్ధు, కొండల్, ఉమ్మర్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ సభ్యులు

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

మొయినాబాద్, అక్టోబర్26: ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కోట్ల కాశీరావు అన్నారు. మండల పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల కమిటీని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ దవాఖానల్లో ఈహెచ్ఎస్ కార్డుల ఆమోదంతో ఉపాధ్యాయులకు వైద్య సేవలు అందుతాయని అన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు పీఆర్‌సీని ప్రకటించాలని చెప్పారు. మండల కమిటీ అధ్యక్షుడిగా ఎం.తుకారాం, మండల ప్రధానకార్యదర్శి వినోద్‌యాదవ్, గౌరవ అధ్యక్షుడు సి.మహిపాల్, కోశాధికారి మహేందర్, ఉపాధ్యక్షుడు లలితలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జోసెఫ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర శేఖర్‌గౌడ్, జిల్లా కోశాధికారి కృష్ణ, అరుణ్‌కుమార్ వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీదేవి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి

సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎస్ఐ శ్రీకాంత్‌కు విరాళం అందజేస్తున్న నాయకులు

కడ్తాల్ (తలకొండపల్లి), అక్టోబర్ 26: శాంతి భద్రతలను కాపాడటంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, మండలంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు సహకరించాలని ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు మాజీ జడ్పీటీసీ వెంకటేశ్ సమకూర్చిన రూ.లక్ష శనివారం ఎస్ఐకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అదుపులోకి వస్తాయని తెలిపారు. శాంతిభద్రతలను కాపాడటం, కేసుల ఛేదనలో కీలకపాత్రను పోషిస్తాయని పేర్కొన్నారు. అదే విధంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకుడు జగదీశ్వర్, మాజీ సర్పంచ్ లలితాజ్యోతయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు యాదయ్య, శేఖర్, మాజీ ఎంపీటీసీ జంగయ్య, నాయకులు మల్లేశ్, శ్రీను, రవికుమార్, విఠల్, వెంకటయ్య, దశరథ్, కోటేశ్వర్, పాండు, మధు, యాదయ్య, సత్తయ్య, వెంకటేశ్, మహేశ్, శ్రీరాములు, ప్రశాంత్, డాక్టర్ రవి, దీప్లా, కర్ణా, రవి పాల్గొన్నారు.

కార్మికులకు నిత్యావసరాలు పంపిణీ



కార్మికులకు నిత్యావసరాలను అందజేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్‌రూరల్, అక్టోబర్ 26 : షాద్‌నగర్ మున్సిపాలిటీలోని పారిశుధ్య కార్మికులకు దీపావళి పండుగ సందర్భంగా శనివారం ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మున్సిపల్ కమిషనర్ వెంకన్నబాబుతో కలిసి నిత్యావసరాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 25వ వార్డు కౌన్సిలర్ మాధురీనం దకిశోర్ సహకారంతో నిత్యావసరాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవ సేవయే మాధవ సేవగా భావించి ఇతరులకు సాయం అందించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, కౌన్సిలర్లు శారద, అంతయ్య, నందీశ్వర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు రమేశ్, శ్రీనివాసులు, రాము, ఆంజనేయులు, వీరేశ్, ప్రకాశ్‌గౌడ్, సుజిత్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

మాడ్గుల మండలంలో పశువుకు టీకాలు వేస్తున్న అధికారులు

మాడ్గుల, అక్టోబర్26: పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశువైద్య అధికారి శ్రీనివాస్‌కుమార్ అన్నారు. మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మానిటరింగ్ అధికారి అనిల్‌కుమార్‌తో కలిసి శనివారం సందర్శించారు. మండల పరిధిలోని పశువులకు నివారణ టీకాలు ఇప్పటి వరకు 5341 వేశామని తెలిపారు. మిగతా 6వేలకు పైగా టీకాలు వేయాల్సి ఉంటుందన్నారు. నవంబర్ 14 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలోని మండల పశువైద్యాధికారి శ్రీకర్‌రెడ్డి, శంకర్‌యాదవ్, సిబ్బంది శివప్రసాద్, యాదయ్య, రాజారాం, వెంకటయ్య, లక్ష్మయ్య, జహంగీర్ పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్ : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని షాబాద్, రేగడిదోస్వాడ పశువైద్యాధికారులు డాక్టర్ ప్రవంతి, చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని మాచన్‌పల్లి, బోడంపహాడ్, ఉబ్బగుంట, చందనవెల్లి గ్రామాల్లో సిబ్బందితో కలిసి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పశువుల ఆరోగ్యం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏడాదిలో రెండు విడతలు పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది బలరాం, కృష్ణయ్య, శ్రీకాంత్, బాల్‌రాజ్, శ్రీనివాస్, సుధాకర్, రాణి, రైతులు పాల్గొన్నారు.

ఆధునిక హంగులతో కళాశాల భవనాన్ని నిర్మించాలి



భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌రూరల్, అక్టోబర్ 26 : షాద్‌నగర్ పట్టణంలో ప్రభుత్వ కళాశాల నిర్మాణ పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక హంగులతో విద్యార్థులకు విశాలమైన తరగతి గదులు, అన్ని మౌలిక వసతులతో కళాశాల భవన నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కళాశాల భవన నిర్మాణ పనులకు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలతో భవన నిర్మాణ పనులను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మాడ్గుల, అక్టోబర్26: సీఎం సహాయనిధి చెక్కులు పేద ప్రజలకు వరంలాంటిదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ అన్నారు. మండలంలోని నల్లవారిపల్లి గ్రామానికి చెందిన శ్రీలతకు రూ. 26 వేలు, శివలీలకు రూ. 39 వేలు చెక్కులు వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శనివారం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాల సంఘం నాయకులు

ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

మొయినాబాద్, అక్టోబర్26: నాగర్ కర్నూల్‌లో నిర్వహించే మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేసేందుకు మాలలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి బేగరి రాజు అన్నారు. నాగర్ కర్నూల్‌లోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఆదివారం మధ్యాహ్నం నిర్వహించే మాలల ఆత్మగౌరవ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మొయినాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న వర్గీకరణ నేపథ్యంలో మాలలు నష్టపోయే అవకాశం ఉందని తమ ఉనికిని కాపాడుకోవడానికి మాలలు ఐక్యతను చాటాలన్నారు. కార్యక్రమంలో సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేశ్, జిల్లా అధ్యక్షుడు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు యాదగిరి, సీనియర్ జర్నలిస్టులు వాసు, ప్రవీణ్, మండల యువనాయకులు మాల రాజు, డి కృష్ణ, రామచంద్రి, శ్రీనివాస్, శ్రీనివాస్, కమ్మదనం, నర్సింహులు, నర్సింహ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 26: అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ జయశ్రీ అన్నారు. శనివారం పెద్దఅంబర్‌పేటలో రూ.30 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్ల పనులకు ఆరో వార్డు కౌన్సిలర్ పసుల రాజేందర్, వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ.. అన్ని వార్డుల్లో ప్రగతి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనులు నాణ్యతగా చేయాలని, సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్ కృష్ణారెడ్డి, నాయకులు విజయ్‌శేఖర్‌రెడ్డి, రాజు, సంజీవ్, మహిపాల్‌రెడ్డి, నర్సింగరావు, శ్రీను పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న సీఐ కాంతారెడ్డి

షాబాద్, అక్టోబర్ 26: యువకులు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని చేవెళ్ల డివిజన్ ఏసీపీ కిషన్‌గౌడ్ అన్నారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలోని ఎంఎస్ గార్డెన్‌లో పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందజేశారు. అదే విధంగా పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు యువకులు రక్తదానం చేయాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రమాదంలో ఉన్న వారి ప్రాణాలు నిలుపాలని సూచించారు. కార్యక్రమంలో షాబాద్ సీఐ కాంతారెడ్డి, ఎస్ఐలు నవీన్‌రెడ్డి, సతీశ్, ఏఎస్ఐ రాంలాల్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

పోరాట యోధులకు ఘన నివాళి

పాషా, నరహరి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 26 : పేదల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిన యోధులు కామ్రేడ్ మహబూబ్ పాషా, నరహరి అని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సామేల్ అన్నారు. పాషా, నరహరి వర్ధంతి సందర్భంగా శనివారం ఇబ్రహీంపట్నం పాషా, నరహరి స్మారక భవనంలో వారి చిత్రపటానికి సీపీఎం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జంగయ్య, ఎల్లేశ్, జగన్, బుగ్గరాములు, నర్సింహా, వెంకటేశ్, శంకర్, ముసలయ్య, వీరేశం, స్వప్న, ఉన్నీసా, భిక్షపతి పాల్గొన్నారు.

పాషా, నరహరికి ఘన నివాళి

యాచారం : పేదప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడిన సీపీఎం నాయకులు కామ్రేడ్ పాషా, నరహరి సేవలు మరువలేనివని సీపీఎం జిల్లా నాయకుడు పి.అంజయ్య, సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహులు అన్నారు. శనివారం మండలంలోని ధర్మన్నగూడ, కొత్తపల్లి, మేడిపల్లి, చింతపట్ల తదితర గ్రామాల్లో పాషా, నరహరి వర్ధంతిని నిర్వహించారు. కామ్రేడ్ పాషా, నరహరి చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో జంగయ్య, భాషయ్య, భూషన్, వినోద్, శ్రీమన్నారాయణ, చందునాయక్, జంగయ్య, కుమార్, జగన్, శివకుమార్ పాల్గొన్నారు.

యాచారం మండలం చింతపట్లలో..

ట్యూషన్‌కు వెళ్లి వస్తూ మృత్యు ఒడిలోకి..

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి..

మరొకరికి గాయాలు



భరత్ (ఫైల్)

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 26 : పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ట్యూషన్ అయిపోగానే తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక విద్యార్థి మృతి చెందగా, మరో విద్యార్థికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. నవాబ్‌పేట మండలం గుబ్బడిఫతేపూర్ గ్రామానికి చెందిన భరత్ (15), శ్రీచరణ్ గౌడ్ (15) శంకర్‌పల్లిలోని ఓ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నారు. శనివారం స్కూల్‌లో ట్యూషన్ అయిపోగానే రాత్రి 7:30 గంటల సమయంలో ద్విచక్రవాహనంపై ఇద్దరు ఇంటికి వెళ్తున్న క్రమంలో మార్గం మధ్యలో శంకర్‌పల్లి పరిధి రామంతాపూర్, ఎర్వగూడ క్రాస్ రోడ్డులో ముందుగా వెళ్తున్న కారు డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతో వెనుకనుంచి వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొని భరత్ అక్కడికక్కడే మృతి చెందగా, చరణ్‌కు తీవ్ర గాయాలు కావడంతో దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య

షాద్‌నగర్‌రూరల్, అక్టోబర్ 26 : రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన షాద్‌నగర్ పట్టణ శివారులోని సోలిపూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ మల్లేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం సోలిపూర్ గ్రామానికి చెందిన పినపాక రమేశ్ భార్యతో గొడవపడి తీవ్ర మనస్తాపంతో సోలిపూర్ రైల్వే బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నది. స్టేషన్ మాస్టర్ వెంకట్రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకునట్లు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ దవాఖానకు తరలించినట్లు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

ఆమనగల్లు, అక్టోబర్ 26: మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన సామ అలివేలు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ సభ్యుడు, ఉప్పల చారిట బుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేశ్ ఆమె మృతిపై ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన అనుచరుడు శేఖర్ ద్వారా బాధిత కుటుంబానికి రూ.3వేల ఆర్థిక సాయం అందజేశాడు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పరమేశ్, శివ, రమేశ్, ప్రశాంత్, చెన్నకేశవులు, కేశవులు, ఏకుల శేఖర్ పాల్గొన్నారు.

అనుమతులు తీసుకొనే చెట్లు నరికివేత

వికారాబాద్, అక్టోబర్ 26 : తాను అటవీ శాఖ నుంచి అనుమతులు తీసుకున్న తరువాతే చెట్లు నరికానని, దర్గా వద్దకు వచ్చే భక్తులకు వంట కోసం చెట్లు కొట్టడం జరిగిందని బూర్గుపల్లి దర్గా ఇన్‌చార్జి ఎండీ. నూరుద్దీన్ శనివారం మీడియాకు వివరించారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని బూర్గుపల్లిలో అనుమతులు లేకుండా చెట్లు నరికివేశారని అటవీ శాఖకు కొందరు ఫిర్యాదు చేశారన్నారు. బూర్గుపల్లి రెవెన్యూలోని సర్వే నంబర్ 63లో వక్ఫ్ భూమిలో చెట్లు నరికివేత కోసం జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో అనుమతులు పొందినట్లు తెలిపారు.

బైకును ఢీకొన్న కారు

వ్యక్తికి గాయాలు, డ్రైవర్ పరారీ

కారును ధ్వంసం చేసిన స్థానికులు

నందివనపర్తిలో బైకును ఢీకొన్న కారు

యాచారం, అక్టోబర్26: కారు అతి వేగంతో వచ్చి ఓ బైకును ఢీకొట్టింది. ప్రమాదంలో వ్యక్తి గాయాలపాలయ్యాడు. కారును అడ్డుకోవాలని చూసిన స్థానికుల నుంచి తప్పించుకొని డ్రైవర్ పరారయ్యాడు. దీంతో ఆగ్రహానికి గురైన గ్రామస్తులు కారు అద్దాలు ధ్వంసం చేశారు. ఈ ఘటన యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని నందీశ్వరక్షేత్రం సమీపంలో శనివారం సాయంత్రం జరిగింది. దీనికి సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. మండలంలోని నందివనపర్తి గ్రామ పరిధిలోని మైసోనిబావి సమీపంలో ఉన్న కోళ్ల ఫామ్‌లో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న హనుమంతరావు తన బైకుపై యాచారం వైపు వెళ్తున్నాడు. నందీశ్వర దేవాలయం వద్దకు రాగానే ఎదురుగా దూసుకొచ్చిన కారు బైకును ఢీ కొట్టింది. ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమైన కారును అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో డ్రైవర్ పరారైనట్లు సమాచారం. దీంతో ఆగ్రహానికి గురైన స్థానికులు కారు అద్దాలను పూర్తిగా ధ్వంసం చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కారును స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు. ఆర్సీ ప్రకారం కారు ఓనర్ షేక్ అహ్మద్‌గా గుర్తించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్‌పై అవగాహన

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 26 : మండలంలోని గుంతపల్లి గ్రామంలోని అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్‌పై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్త తుమ్మల నాగప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై చైర్మన్ ముత్యంశెట్టి శ్రీనివాస్‌రావు, ఎండీ శ్రావణ్‌కుమార్‌తో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించొచ్చునన్నారు. అనంతరం తుమ్మల నాగప్రసాద్‌ను కళాశాల యాజమాన్యం శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానకార్యదర్శి శ్రావణ్‌కుమార్, హెచ్ఆర్ డైరెక్టర్ జయప్రద, ప్రిన్సిపాల్స్ రామచంద్రారెడ్డి, అజ్మిల్ హుస్సేన్, క్యాంపస్ ఇంచార్జి బోసుబాబు, పీఆర్ఓ శ్రీనివాస్‌నాయుడు, ఫ్యాకల్టీలు ఉన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

వృద్ధులకు అన్నదానం చేస్తున్న వైద్యుడు వినోద్‌కుమార్

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 26 : చేవెళ్ల మండల పరిధి అంతారం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు బేగరి వినోద్‌కుమార్ తన పుట్టిన రోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన